క్లుప్తంగా

ఘనంగా ఆరాధన

పెనగలూరు: పెనగలూరు నాగిరెడ్డిపల్లి వద్ద ఉన్న వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మూడురోజులపాటు మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఇండ్లూరుకు చెందిన భజన బృందం వెంకయ్య స్వామి కీర్తనలు ఆలపించారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు



విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి జగదాంబసెంటర్ : ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు స్కాలర్‌షిప్, ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా అందజేశారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లో క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో క్రెడిట్ యాక్సెస్ ఇండియన్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన 8 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అందజేశారు. మదనపల్లెకు చెందిన ఎ.పూజిత, ములకలచెరువుకు చెందిన తేజస్విని, చౌడేపల్లికు చెందిన ఇ.భావ్యశ్రీ, బి.రెడ్డిరాణి, కదిరికి చెందిన ఎస్.సాదిక, బి.కొత్తకోటకు చెందిన పి.పల్లవి స్కాలర్‌షిప్పులను అందుకున్నారు. సంస్థ డివిజనల్ మేనేజర్ ఎం.జగదీష్, ఏరియా మేనేజర్ హనుమంతయ్య, సుంకన్న, బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

నందలూరు : మండలంలోని వివిధ ప్రాంతాల్లో వేసిన అనధికార లేఅవుట్లు, ప్లాట్లు, స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 134 జీఓ ప్రకారం ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప పట్టణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సిటీ కృష్ణసింగ్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అనధికార లేఅవట్ల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 30వ తేదీలోపు అనధికార వెంచర్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగిన స్థల యజమానులు మాత్రమే అర్హులుగా ఉంటారన్నారు. 90 రోజుల్లోపు లైసెన్స్ కలిగిన ప్లానర్స్ లేదా వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదుకు గడువు ఉందని తెలిపారు. ప్లానింగ్ ఆఫీసర్ ఇందు, ప్లానింగ్ సెక్రటరీ మునెయ్య, పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాసులు, సురేష్ పాల్గొన్నారు.

సురవరం మృతిపై శ్రీకాంత్‌రెడ్డి సంతాపం

రాయచోటి టౌన్ : సీపీఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతిపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సంతాపాన్ని ప్రకటించారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా తన సంతాపాన్ని వెలిబుచ్చారు. సురవరం సుధాకర్‌రెడ్డి విద్యార్థి ఉద్యమాలతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి నమ్మిన సిద్ధాంతాల కోసం పని చేసిన గొప్ప నేత అని కొనియాడారు. సీపీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా.. పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని పేర్కొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న సివిల్ జడ్జి భరత్ కమల్

లక్కిరెడ్డిపల్లి : విద్యార్థి దశ నుంచి కష్టపడి చదివితే ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ పేర్కొన్నారు. మండల లీగల్ సర్వీస్ కమిటీలో భాగంగా శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో హాస్టల్ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్, జడ్జీ లాంటి ఉన్నత పదవులను దక్కించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పదోతరగతి, ఇంటర్మీడియట్‌లలో మంచి మార్కులు సాధిస్తే మంచి కళాశాలలో సీటు వస్తుందన్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. తల్లిదండ్రులు, పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

గాలివీడు : మండలంలోని బలిజపల్లి వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. స్థానికుల కథనం మేరకు శనివారం ఉదయం గాలివీడు నుంచి నడింపల్లి వైపు వెళుతున్న ఆటో జగనన్న కాలనీ వద్దకు రాగానే అదుపుతప్పి బ్రిడ్జి మీద నుండి కింద పడిపోయింది. డ్రైవర్ చాకచక్యంగా దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది. ఆటోలో ఉన్న పాల క్యాన్లు, ఎరువు బ్యాగులు కాలువలో పడ్డాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

విద్యుత్ లోడ్.. క్రమబద్ధీకరణకు చాన్స్

- కిలోవాట్‌పై 50 శాతం రాయితీ
- డిసెంబర్ 31 వరకు గడువు పెంపు
- సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు



పాతరాయచోటిలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్

రాయచోటి జగదాంబసెంటర్ : గృహ విద్యుత్ వినియోగదారులు అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరణకు విద్యుత్ శాఖ మరో అవకాశం కల్పించింది. కిలో వాట్ విద్యుత్‌కు 50 శాతం రాయితీతో తగ్గించుకునేందుకు తొలుత మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీల వరకు అవకాశం కల్పించింది. అయినా వినియోగదారుల నుంచి అంతంత మాత్రమే స్పందన వచ్చింది. దీంతో డిసెంబర్ 31 వరకు గడువు పొడిగించింది. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. వాస్తవానికి గృహ వినియోగదారుల్లో చాలా మంది సర్వీస్ పొందే సమయంలో తక్కువ లోడు సామర్థ్యంతో కనెక్షన్ పొందుతారు. తర్వాత ఇంట్లో గృహోపకరణాలు పెరిగే కొద్దీ విద్యుత్ వినియోగం, లోడ్ రెండూ పెరుగుతాయి. ఆ మేరకు విద్యుత్ లోడ్ పెంచుకుంటే ఆ ప్రాంతంలో లోవోల్టేజ్ సమస్య తలెత్తుతుంది. క్షేత్రస్థాయిలో సర్వీసులు, లోడ్ ఆధారంగానే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తుంటారు. లోవోల్టేజీ సమస్య తలెత్తినా అక్కడ లోడ్ ఎంత ఉందనే అధికారిక లెక్కల ప్రకారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తారు. ఈ నేపథ్యంలో వినియోగదారులంతా తప్పనిసరిగా గృహోపకరణాల మేరకు లోడ్ పెంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

పెరుగుతున్న వినియోగం

సాధారణంగా కనెక్షన్ ఇచ్చే సందర్భంలో కిలో వాట్ విద్యుత్ వినియోగానికి గృహాలకు రూ.2 వేలు, దుకాణాలకు రూ.2,500 చొప్పున వసూలు చేస్తారు. చాలా మంది గృహ వినియోగదారులు ఈ మొత్తానికి సంబంధించి తమ వినియోగం 1 నుంచి 2 కిలో వాట్ లోపలే చూపిస్తున్నారు. వినియోగంలో అంతకు రెట్టింపు కేటగిరీలో చేరిపోతున్నారు. వాణిజ్య కనెక్షన్లకు సంబంధించిన వినియోగమైతే చూపించిన దానికంటే ఏకంగా నాలుగింతలు ఉంటోంది. ఇటువంటి వారంతా అదనపు లోడు క్రమబద్ధీకరణ చేసుకోవాల్సిన అవసరం ఉందని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు.

వినియోగించుకోండి



విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అదనంగా వినియోగిస్తున్న లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవాలి. వినియోగదారులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకోవాలి. ఇలా చేసుకుంటే అదనపు రుసుము, జరిమానా బెడద ఉండదు. లేనిపక్షంలో ఇబ్బందులు తప్పవు.

- చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా విద్యుత్ పర్యవేక్షణాధికారి, రాయచోటి, అన్నమయ్య జిల్లా

ఎమ్మెల్యే ఆకేపాటితో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భేటీ



ఎమ్మెల్యే ఆకేపాటితో మాజీ ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి

రాజంపేట రూరల్ : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డితో జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మండల పరిధిలోని ఆకేపాటి ఎస్టేట్‌కు శనివారం విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యే ఆకేపాటి ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి ఎమ్మెల్యే ఆకేపాటితో పలు విషయాలు చర్చించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి గంగా కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కలమల నారపరెడ్డి, జీవీ పద్మనాభరెడ్డి, తదితరులు ఉన్నారు. మండల పరిధిలోని వెంకటరాజంపేట గ్రామానికి చెందిన జొన్నల శేఖర్ తండ్రి రమణయ్య శనివారం మృతి చెందారు. రమణయ్య మృత దేహానికి ఎమ్మెల్యే ఆకేపాటి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆకేపాటి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు నాగా పృథ్వీపతిరెడ్డి, పీ.విశ్వనాథరెడ్డి, దండు గోపీ, దాసరి పెంచలయ్య, బీ.శివయ్య, సుబ్బరాయుడు, శివరామ్, చిన్నయాదవ్, వెంకట సుబ్బరాయుడు, ఎంపీటీసీ నాగా శేఖరరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆర్.శ్రీనివాసరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్

రాజంపేట టౌన్ : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మూడవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయసేవ అధికార సంస్థ రాజంపేటశాఖ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంటరానితనాన్ని నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. తక్కువ కులాల వారిని చిన్నచూపు చూడకూడదని, సమాజంలో మనుషులంతా ఒక్కటే అన్నారు. వాహనాలు నడిపే విద్యార్థులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే వాహనం ఉన్న వారు వాహనానికి ఇన్సూరెన్స్ తీసుకొని ఉండాలన్నారు. ఏఎస్పీ రామ్‌నాథ్‌హెగ్డే మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదన్నారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.పురుషోత్తం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతునాయుడు, ఏఎస్‌డబ్ల్యూఓ హైమావతి, ఎస్‌ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి ఆదర్శం ఆంధ్రకేసరి



రాయచోటి: ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డీఆర్‌ఓ, అధికారులు

రాయచోటి : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకోవాలని డీఆర్‌ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో టంగుటూరి 153వ జన్మదిన వేడుకలను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టరేట్ ఏఓ, కలెక్టరేట్ సెక్షన్‌ల సూపరింటెండెంట్లు, రాయచోటి ఎంఆర్‌ఓ, కలెక్టర్ కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వేడుకలు



రాయచోటి టౌన్ : శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో..

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ సాయి ఇంజజినీరింగ్ కళాశాలలో టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాల వేసి 153వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ అధికారి కె. రెడ్డెయ్య పాల్గొన్నారు.

ఘనంగా జయంతి

రైల్వేకోడూరు అర్బన్ : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరువలేనివని వైఎస్సార్ హార్టికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ సదరున్నీసా తెలిపారు. శనివారం టంగుటూరి 153వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులతో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళులు అర్పించారు. ముకుందలక్ష్మి, లలిత, హరిమల్లికార్జునరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి బందోబస్తు ఏర్పాటు

సిద్దవటం : వినాయక నిమజ్జనానికి సిద్దవటం పెన్నా నది వంతెన వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం పెన్నా ది వంతెన వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం సీఐ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయకుని విగ్రహాలు పెట్టేందుకు కమిటీ సభ్యులు బాధ్యతగా అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం పోలీసులు పాల్గొన్నారు.

యూరియా కొరత రాకుండా చూడండి

రాయచోటి టౌన్ : రైతులకు యూరి యా కొరత రాకుండా చూడాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బి. గీతావాణి సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారుల ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత డీబీటీ నిల్వలను ఉన్న వ్యత్యాసాలను పరిశీలించారు. ఉన్న స్టాక్‌కు రికార్డుల ప్రకారం ఉన్న తేడాలను పరిశీలించారు. ఉద్యానశాఖ అధికారి సురేష్, పీసీఎస్. సుధాకర్ పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పుల్లంపేట: పుల్లంపేట మండలంలోని టి. కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఆర్. కృష్ణయ్య శనివారం పాఠశాలకు కంప్యూటర్‌ను వితరణగా అందజేశారు. పాఠశాలకు కంప్యూటర్‌ను అందించడం ఎంతో గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు కొనియాడారు. కృష్ణయ్య ఉపాధ్యాయ వృత్తిలో అనేక సంవత్సరాలు పనిచేశారని, ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

వైభవంగా శ్రావణమాస వేడుకలు



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి



రాయచోటి టౌన్ : పల్లకీలో ఊరేగుతున్న శ్రీ భద్రకాళీ సమేతుడు



మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ కమిటీ సభ్యులు

రాయచోటి జగదాంబసెంటర్ : రాయచోటి పట్టణ పరిధిలో శ్రావణ మాస చివరి శనివార వేడుకలను ఆయా ఆంజనేయస్వామి ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. కొత్తపేట గ్రూప్ థియేటర్స్ వద్ద ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ టీటీడీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే బ్రాహ్మణవీధిలో ఉన్న ఆంజనేయస్వామి, మాసాపేటలోని గంద్రాంజనేయస్వామి, సుండుపల్లె రోడ్డు మార్గంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణ మాస మూడో శనివార వేడుకలను నిర్వహించారు.

చిన్నమండెం : మండల పరిధిలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాలలో శ్రావణ మాసం చివరి శనివార వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి మూలవిరాట్‌మూర్తులను పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

రామాపురం (రాయచోటి జగదాంబసెంటర్) : శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని రామాపురం మండలం చిట్లూరు గ్రామ సమీపంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు

ప్రసన్న ఆంజనేయస్వామికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు కర్పూర హారతులు సమర్పించి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులకు ఆత్మీయంగా భోజనం వడ్డిస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు ఆనందంగా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేతుడికి అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి, అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించి పల్లకీలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

పంచామృతాభిషేకం

నందలూరు : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ అరవపల్లిలో శ్రీ ప్రసన్న వర్ధాంజనేయస్వామికి శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా అర్చకులు నాగరాజుస్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, ఆకుపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆంజనేయస్వామి సేవకులు శివ, పుత్త నాగేశ్వరరావు, కుర్రా మణియాదవ్, సునీల్‌రెడ్డి, రవిశంకర్, రమణారెడ్డి, హేమంత్, ప్రశాంత్, తరుణ్, భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

వీరబల్లి : మండలంలోని మాండవ్య నది ఒడ్డున పుల్లగూర గండిలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి ఆఖరి శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు, ప్రజలు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ భావన

రాజంపేట రూరల్ : డివిజన్ పరిధిలోని రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ ఎస్. భావన హెచ్చరించారు. పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను శనివారం వ్యవసాయ, విజిలెన్స్, ఉద్యానశాఖ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. అదే విధంగా స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌లను పరిశీలించారు. అనంతరం యజమానులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్ మాట్లాడుతూ రాజంపేట మండలంలో ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో 115 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ పీర్‌మున్నీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జె.మురళీకృష్ణ, మండల వ్యవసాయ అధికారి జి.నాగలక్ష్మి, మండల ఉద్యాన అధికారి జి. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

నందలూరు : జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శనివారం తనిఖీ చేశామని డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌కృష్ణ, మండల వ్యవసాయ అధికారి మల్లిఖార్జున పేర్కొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్ : రైతులకు ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎఫ్ఆర్‌ఓ జె. మురళీకృష్ణ తెలిపారు. శనివారం అధికారులతో కలిసి పట్టణంలోని ఎరువులు, పురుగు మందులు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాదారులు రిజిస్టర్లు, బిల్లులు తప్పని సరిగా నిర్వహించాలని తెలిపారు.

అంతరిక్ష పరిశోధనలో నవశకం



బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల సిబ్బంది

రాయచోటి జగదాంబసెంటర్ : అంతరిక్ష పరిశోధనలో నవశకం మొదలైందని, పరిశోధనలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా భారత్ ఎదగడం భారతీయులందరికీ గర్వకారణమని డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం డైట్ కళాశాల ప్రాంగణంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 ఆగస్టు 23న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రుని దక్షిణ ధృవంపై చంద్రయాన్–3లోని విక్రమ్ ల్యాండర్ ×శివశక్తి₹ అనే ప్రదేశంలో సురక్షితంగా దిగిందన్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఆగస్టు 23ను జాతీయ అంతరిక్ష దినోత్సవంగా నిర్ణయించిందన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, పోస్టర్ల తయారీ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శివభాస్కర్, వైసి రెడ్డప్పరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గిరిబాబు యాదవ్, శివప్రసాద్, తిరుపతి శ్రీనివాస్, కేదార్‌నాథ్, మోహన్‌నాయక్, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ఒంటిమిట్ట : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, డీపీఓ రాజ్యలక్ష్మి, ఆర్డీఓ జాన్ ఇర్వీన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఎంపీటీఓ సుజాత, తహసీల్దార్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సచివాలయం నుంచి దర్జిపల్లి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఒంటిమిట్ట రామాలయం వెనుక వైపు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర అనే నినాదాలు తెలిపే ఎల్ఈడీ లైటింగ్ బోర్డులు ప్రారంభించారు.

సర్పంచ్ డుమ్మా

ఒంటిమిట్ట పంచాయతీలో జరిగే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఒంటిమిట్ట సర్పంచ్ రాకపోవడం గమనార్హం. ఒంటిమిట్ట జెడ్పీటీసీ అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, డిజిటల్ పంచాయతీ అధికారి భాస్కర్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ రమణరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ భావన, డిప్యూటీ తహసీల్దార్ అంజణా గౌరి, ఒంటిమిట్ట కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

అటవీ శాఖ కార్యాలయంలో..

ఒంటిమిట్ట లోని అటవీ శాఖ కార్యాలయంలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారి సుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. డిప్యూటీ రేంజర్ నాగూర్ నాయర్, ఎఫ్ఎస్‌వో బ్రహ్మయ్య, ఎఫ్‌బీవోలు హేమలత, సరోజాపాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

రాయచోటి టౌన్ : ఇంటి పరిసరాలను శుభ్రంగా చేసుకుంటే రోగాలు వ్యాపించవని రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు సూచించారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామ పరిధిలోని రాజుల కాలనీలో చెత్తకుప్పలను తొలిగింపచేశారు. ఏపీ టూరిజం జిల్లా అధికారి ఎం.నాగభూషణం, ఇన్‌చార్జి ఎంపీడీఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రాయచోటి మున్సిపల్ కమిషనర్ రవికుమార్ సూచించారు. రాయచోటి పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులతో చెత్త తొలిగించారు.

పరిశుభ్రత పాటించడమే ఆరోగ్యం

ఓబులవారిపల్లె : వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ మల్ రెడ్డి పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అధికారి సదాశివారెడ్డి, ప్రిన్సిపాల్ హరిత, పంచాయతీ కార్యదర్శి భారతి, శివ పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతో..

రాజంపేట : అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సాధ్యమని రాజంపేట సబ్‌కలెక్టర్ హెచ్ఎస్ భావన అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

సుండుపల్లె : స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శుభ్రత కార్యక్రమాలను శనివారం ఎంఈఓ-2 రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు.

రైల్వేకోడూరు అర్బన్ : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. శనివారం తెలిపారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం ఎదుట శనివారం సర్పంచ్ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి భారతి మురికికాలువ పారిశుద్ధ్య పనులు జేసీబీ సహాయంతో నిర్వహించారు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు పోలి పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొమ్మూరు సుబ్బనరసారెడ్డి, నాయకులు జమీర్, అక్బర్ బాష, పొణ్యం చిన్నయ్య పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

పుల్లంపేట : పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఎంపీడీఓ జయశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అలాగే వీధులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.